విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 23, ఏప్రిల్ 2025

## టికెట్ తీసుకోకుండా హెడ్ కానిస్టేబుల్ బస్సులో ప్రయాణం

### అడిగినందుకు ఆర్టీసీ కండెక్టర్‌పై దూషణ

**విశాలాంధ్ర-గార్లదిన్నె:** గుత్తి డిపోకు చెందిన బస్సులో హెడ్ కానిస్టేబుల్ బుధవారం టికెట్ తీసుకోకుండా ప్రయాణించడానికి ప్రయత్నించారు. కండక్టర్ టికెట్ అడగడంతో అతను దుర్భాషలాడారు. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయింది. గుత్తి ఆర్టీసి డిపో నుంచి బస్సు ప్రయాణికులతో బయలుదేరింది. గార్లదిన్నె మండలం కల్లూరుకు చేరుకున్నాక లక్ష్మీనారాయణ అనే హెడ్ కానిస్టేబుల్ బస్సు ఎక్కారు. కండక్టర్ గంగేశ్వర్ టికెట్ తీసుకోమని అడిగారు. అయితే తాను హెడ్ కానిస్టేబుల్ అని, టికెట్ తీసుకోనని లక్ష్మీనారాయణ చెప్పారు. కండక్టర్ గంగేశ్వర్ వారెంట్ ఉంటే ఉచితంగా ప్రయాణించవచ్చని, లేకపోతే టికెట్ తీసుకోవాలని సూచించారు. దీంతో హెడ్ కానిస్టేబుల్ ఆగ్రహంతో బూతులు తిట్టారు. ఎవరితో చెప్పుకుంటావో చెప్పుకో.. అవసరమైతే కోర్టుకు పోతావా పో అంటూ బెదిరించారు. బస్సును కదలనివ్వనని బెదిరించారు. అయితే కండక్టర్ గంగేశ్వర్ టికెట్ తీసుకోవాల్సిందేనని పట్టుబట్టారు. హెడ్ కానిస్టేబుల్ నిర్వాకంతో బస్సు రోడ్డుపైనే ఆగిపోయింది. ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. ప్రయాణికులు కల్పించుకోవటంతో హెడ్ కానిస్టేబుల్ టికెట్ తీసుకున్నారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడుయాదవ్

**విశాలాంధ్ర-యాడికి :** పెద్దవడుగూరు మండలం ఈరేపల్లి గ్రామంలో అకాల వర్షాల వల్ల బొప్పాయి పంట దెబ్బతిన్న రైతు వీరుపాక్షి రెడ్డి పొలాన్ని సీపీఐ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ ఈరేపల్లి గ్రామానికి చెందిన రైతు విరుపాక్షి రెడ్డి బొప్పాయి పంట దాదాపు 4 ఎకరాల్లో ఎకరాకు లక్ష రూపాయలు పెట్టుబడి, బోరులో నీరురాకపోతే అప్పుచేసి బోరువేసి బొప్పాయి పంటను కాపాడుకోని పండ్లు కోత దశలో అకాల వర్షం గాలివలన పంట నాశనం అయిందన్నారు. అందుకు ప్రభుత్వం నాకు పరిహారం ఇప్పించాలని నాయకుల దృష్టికి తెచ్చారన్నారు. తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా వ్యాప్తంగా, బొప్పాయి, అరటి, మామిడితో పాటు పండ్ల తోటలలో నిన్న అకాల గాలి వర్షం వలన నీయోజకవర్గ వ్యాప్తంగా చాలా ప్రాంతాలలో కీలకదశలో అరటీ, మామిడి తదితర పంటలు కాయలు నేలకొరిగి తీవ్ర నష్టం కలిగించింది.. ఉద్యాన శాఖ వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన పొలాలను పరిశీలించి నివేదికలు తయారుచేసి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం నష్టపోయిన వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేల నష్ట పరిహారం పండ్లతోటలకు ఎకరాకు రూ.లక్ష నష్టపరిహారం అందించాలని ఈ అకాల వర్షం, వడగండ్ల వర్షం నష్టాన్ని ప్రత్యేక విపత్తుగా భావించి రైతులను ఆదుకోవా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వడుగూరు సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోలా రంగస్వామి, రామాంజనేయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలను పారదర్శకంగా ప్రజలకు అందించాలి

**విశాలాంధ్ర-అనంతపురం:** ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం ద్వారా అందే వివిధ రకాల సేవలను పారదర్శకంగా ప్రజలకు అందించాలని, ప్రజల నుండి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చే విధంగా పనిచేయాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని రెవిన్యూ భవనంలో జిల్లాలోని తహసీల్దార్లు, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్లు, విలేజ్ సర్వేయర్లు అధికారులకు ఐవిఆర్ఎస్‌కు కలెక్టర్ దిశ, నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ ప్రభుత్వ సర్వీసులు, పథకాలకు సంబంధించి ప్రజల నుండి వారి అభిప్రాయాన్ని ఐవిఆర్ఎస్ ద్వారా గత మూడు నెలలుగా సర్వే చేయడం జరుగుతున్నదని, ఐవిఆర్ఎస్ సర్వేలో భూ సర్వే నిమిత్తం రైతులకు నోటీసులు జారీ చేస్తున్నారా.. ఈ సేవకు సంబంధించి నిర్ణయించిన రుసుము కంటే రైతుల నుండి ఎక్కువ రుసుము వసూలు చేశారా! క్షేత్రస్థాయి పర్యటన చేసి మీరు నిర్ణయాలు తీసుకుంటున్నారా! ఇలాంటి ప్రశ్నలను భూ సమస్యకు సంబంధించి ప్రజలను అడగడం జరుగుతూ ఉంటుందని, అందులో మన జిల్లాలో కళ్యాణదుర్గం డివిజన్‌లో 37 మంది, అనంతపురంలో డివిజన్ 30 మంది, గుంతకల్లు డివిజన్14 మంది విలేజ్ సర్వేయర్లపై నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రావడం జరిగిందని తెలిపారు. ఇలా కొంతమంది ఒక్క విలేజ్ సర్వేపై చాలా నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రావడం జరిగిందని తెలిపారు. సివిల్ సప్లై సంబంధించి దాదాపు 17 నెగిటివ్ ఫీడ్ బ్యాక్‌లు రావడం జరిగిందని, ఎవరైతే ఎండియులు కార్డుదారుల నుండి అదనంగా డబ్బులు వసూలు చేసిన ఎండియులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఏఐవైఎఫ్ పోరాట ఫలితమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

### ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్

**విశాలాంధ్ర-అనంతపురం:** ఏఐవైఎఫ్ పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారని ఏఐవైఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం సీపీఐ కార్యాలయంలో సంతోష్‌కుమార్ విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ డీఎస్సీ అభ్యర్థులకు చెప్పుకోవచ్చు కానీ కొన్ని జిల్లాలకు తక్కువ పోస్టులు ఉన్నాయన్నారు. అందులో డీఎస్సీ ఎస్జీటీ పోస్టులు తక్కువ ఉన్న జిల్లాలు శ్రీకాకుళం జిల్లా ప్రకాశం జిల్లా నెల్లూరు జిల్లా అనంతపురం జిల్లా పోస్టులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇది డీఎస్సి అభ్యర్థులకు చాలా బాధాకరం అన్నారు. రాష్ట్రంలో 29 వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీలు ఉండగా కేవలం 16,347 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకుని మరిన్ని పోస్టులు పెంచేలా పునరాలోచన చేయాలన్నారు. జిల్లాకు ఒకే పేపర్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నోటిఫికేషన్‌కు సంబంధించి భవిష్యత్తులో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. 7"సంవత్సరాలలో నోటిఫికేషన్ విడుదల కాలేదని అభ్యర్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని వయో పరిమితి 47 సంవత్సరాలకు పెంచాలని కోరారు. పీఈటీ పోస్టుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. పరీక్ష గడువు తక్కువగా ఉందని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని కనీసం 70-90 రోజులు అయినా పెంచాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రేష్, జిల్లా కోశాధికారి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు దేవ, సహాయక కార్యదర్శి ధనుంజయ్, ఉరవకొండ మండల కార్యదర్శి నవీన్ పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మెట్టు

**విశాలాంధ్ర-డి.హీరేహాళ్ :** మండలంలోని తిమ్మాలాపురం గ్రామం లో ఆంజనేయస్వామి నూతన విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టపాన మహోత్సవం కార్యక్రమానికి మంగళవారం రాయదుర్గం వైసిపి సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి తిమ్మాలాపురం గ్రామంలో గంగిపూజ, గౌరీపూజ, మహా హెూమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో స్థానికులు ఆనంద్ జిల్లా నియోజక వర్గం నుండి ఎన్నుకోబడిన వివిధ అనుబంధ కమిటీల అధ్యక్షులు, నాయకులు, వైసీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు...

## సహజ వనరులు సారధులుగా వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా ఎంపిక

**విశాలాంధ్ర-ఉరవకొండ:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫౌండేషన్ ఫర్ ఎకాలజికల్స్ సెక్యూరిటీ (ఎఫ్ఈఎస్) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సహజ వనరుల సారదులుగా వజ్రకరూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మోనాలిసాని ఎంపిక చేశారు. మంగళవారం విజయవాడలో పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ చేతుల మీదుగా సర్పంచ్ గౌరవప్రదమైన ప్రశంసా పత్రం అందుకున్నారు. భవిష్యత్ తరాలకు ప్రకృతి వనరులు సహజ వనరులు పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె తెలిపారు. మోనాలిసా ఎంపిక పట్ల వజ్రకరూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, కమలమ్మ, శివాజీ నాయక్ హర్షం వ్యక్తం చేశారు.

## పోషణ పక్వాడ ముగింపు..

**విశాలాంధ్ర-పామిడి :** మండలంలోని సొరకాయలపేట గ్రామంలో సీడీపీఓ భారతి, సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మల ఆధ్వర్యంలో మంగళవారం పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కళాజాతర వారిచే ఆట పాటల రూపంలో ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.

## సమయానికి హాజరుకాని పంచాయతీ అధికారులు...

**విశాలాంధ్ర-కణేకల్లు :** పంచాయతీ కార్యాలయంలోని సిబ్బంది ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నారు. వీరిని అడిగే నాథుడే కరవయ్యారు. ఉదయాన్నే రావాల్సిన సిబ్బంది 11 గంటలైనా కార్యాలయంలో కనిపించరు. ఇష్టానుసారంగా వస్తూ పోతూ ఉంటారని ప్రజలు చెబుతున్నారు. పర్యవేక్షించే అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం వలన సిబ్బంది ఆడిందే ఆటగా మారింది. ఇకనైనా అధికారులు తమ విధులకు సరైన సమయానికి రావాలని కోరుతున్నారు.

## యువతకి ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

**విశాలాంధ్ర-రాయదుర్గం :** ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్ మండిపడ్డారు. యువతకి యువజన హక్కుల కోసం యువత మార్పు కోసం మే 15న చలో తిరుపతిలో ఏఐవైఎఫ్ జాతీయ 17వ మహాసభలను జయప్రదం చేయాలని రాయదుర్గంలో గోడపత్రికలు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా కొట్రేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం, ఎన్నికల హామీలు అమలు చేయడంలో విఫలం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్ర సమయంలో ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి పాటుపడతామని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని శాఖల ఖాళీలు పూర్తిగా భర్తీ చేస్తామని, తర్వాత ఆరు నెలల్లో నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీలను నేడు మరచి పోవడం బాధాకరమన్నారు. 29 రాష్ట్రాలలో ఎక్కడాలేని నూతన జాతీయ విద్యా విధానాన్ని ఆంధ్రప్రదేశ్లో రద్దు చేయాలన్నారు. దీనివల్ల పేద విద్యార్థులకు విద్య దూరమయ్యే అవకాశం ఉందన్నారు. నేషనల్ భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ బెంగా చట్టాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు. అమరావతి రాజధాని ప్రాంతాన్ని ఫ్రీజోన్గా ప్రకటించి.. 26 జిల్లాలకు చెందిన నిరుద్యోగులకు ఉద్యోగాల్లో అవకాశం కల్పిస్తూ నోటిఫికేషన్ విడుదల చేయాలని, కడపలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. మే 15 నుంచి 18 వరకు తిరుపతిలో 17వ జాతీయ మహాసభలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీతో పాటు వివిధ అంశాలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు నాగయ్య, శంకర్, ఏఐవైఎఫ్ రాయదుర్గం తాలూక అధ్యక్షులు కుమార్, నాయకులు నరేంద్ర, తేజ, చరణ్ తదితరుల పాల్గొన్నారు.

## వైసీపీ, టీడీపీ కూటమి పార్టీలు దొందూ దొందే..

### -కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి

**విశాలాంధ్ర-రాప్తాడు:** విభజనతో నష్టపోయిన ఏపీని అభివృద్ధి చేయకుండా వైసీపీ, టీడీపీలు రాహు కేతువులుగా దాపురించాయని, దొందూ దొందే అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మీడియా సమావేశంలో మాట్లాడారు. జగన్ అర చేతిలో వైకుంఠం చూపిస్తే చంద్రబాబు కైలాసం చూపిస్తున్నారని అన్నారు. రాష్ట్ర పరిస్థితి పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందన్నారు, వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, ఆటవిక, మద్య, జూద, డ్రగ్, గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా తయారు చేసి వెళ్లి పోయింది. అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్లుంది చంద్ర బాబు ప్రభుత్వం పని తీరు.మండలానికి నాలుగు మద్యం షాపులు, నలభై బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీ తయారైందని దుయ్యబట్టారు. పాఠశాలల్లో కూడా డ్రగ్స్, గంజాయి ప్రవేశించాయని.. అప్పుల విషయం లో కోడలికి బుద్ది చెప్పి అత్త తెడ్డ నాకింది అన్నట్లుందన్నారు. బాదుడు కార్యక్రమం భారీగా సాగుతోందని, సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15,485 కోట్ల అదనపు భారం మోపిందన్నారు. సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయి. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు పైసా కూడా ఇవ్వలేదు. యువతను నమ్మించి మోసగించడం తప్ప చంద్రబాబు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. తల్లికి వందనం పథకం తల్లికి మోసం పథకంగా, అన్నదాత సుఖీభవ పథకం అన్నదాత దుఃఖీ భవ పథకం గా తయారయ్యాయన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదని, ఆడబిడ్డ నిధి అడ్రస్ లేదన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ హామీ మరచిపోయిందన్నారు. వైద్య విద్యను అమ్మకానికి పెట్టి ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు వైద్య విద్యను లేకుండా చేసిందన్నారు. రాష్ట్ర సచివాలయం విషయంలో డబ్బు దురినియోగం జరుగుతోందన్నారు. కేవలం రూ. 616 కోట్లతో తెలంగాణా రాష్ట్ర సచివాలయాన్ని అద్భుతంగా నిర్మించారని, అయితే ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక సచివాలయానికి రూ.1151 కోట్లు ఖర్చు చేశారన్నారు. మళ్ళీ రూ. 4689 కోట్లు అప్పు తెచ్చి నిర్మిస్తుండడం అనైతికమన్నారు. 2015 అక్టోబర్ 22న ప్రధాని మోడీ రాజధాని అమరావతికి శంఖు స్థాపన చేశారని...మళ్ళీ 2025 మే 2 న శంఖుస్థాపన చేసేందుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు.. రాష్ట్రంలో వ్యవసాయం పండుగ కావాలన్నా, మహిళలు మహారాణులు కావాలన్నా, కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం, రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ, ప్రత్యేక హెూదా రావాలన్నా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు.

## జేఎన్‌టీయూ వీసీని సన్మానించిన అధ్యాపక బృందం

**విశాలాంధ్ర-జెఎన్టియు ఏ:** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (అనంతపురం) ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన్ రావును సోమవారం అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల ఎన్టీఆర్ ఆడిటోరియంలో ఓఎస్డి వీసీ ఆచార్య ఎన్ దేవన్న, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్ కృష్ణయ్య, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి చెన్నారెడ్డి, అధ్యాపక బృందం సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి మాట్లాడుతూ. ఉపకులపతి సౌమ్యుడు, మృద స్వభావి, ముక్కు సూటి మనిషి, నిగర్వి అని నిబద్ధత కలిగిన వ్యక్తి అని కొనియాడారు. ఆచార్య హెచ్. సుదర్శన రావు యూనివర్సిటీలో రెక్టారు గా, డైరెక్టర్‌గా అనేక పదవులు చేపట్టి విశ్వవిద్యాలయాన్ని ఉన్నతమైన స్థితికి తీసుకెళ్ళడంలో ముఖ్య మైన పాత్ర పోషించారని తెలిపారు. కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో సీనియర్ ఆచార్యులు, అనేక పేటెంట్స్‌ను, అవార్డ్స్‌ను సాధించారని తెలిపారు. ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య నేతృత్వంలో కళాశాలను ఉన్నత పథంలో నడిపిస్తారని ఆకాంక్షించారు. ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నాపై ఉంచిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, అందరికీ అందుబాటులో ఉండి విద్యాభివృద్ధికి కృషి చేస్తానని, అందరి తోడ్పాటుతో కలిసి పనిచేసి యూనివర్సిటీని అత్యున్నత ప్రమాణాలకు నిలయంగా నిలిచేలా కృషి చేద్దాం అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య మాట్లాడుతూ.. ఆచార్య సుదర్శన రావు 42 సంవత్సరాల తన భోధన, పరిశోధన అనుభవంతో మంచి సంస్కరణలు తీసుకొచ్చారని, విశ్వవిద్యాలయాన్ని అగ్రస్థానంలో నిలిరని పేర్కొన్నారు.యూనివర్సిటీ డైరెక్టర్లు ,వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.వసుంధర, ఆచార్య టి.నారాయణరెడ్డి, టీచింగ్ స్టాఫ్ ప్రెసిడెంట్ ఆచార్య టి..నారాయణ రెడ్డి , సెక్రటరీ డాక్టర్ శారద, భోధన, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు ఖాతాల్లో వేతనాలు జమచేయాలి

### ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్

**విశాలాంధ్ర-అనంతపురం క్రైం:** అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని స్కూల్స్ లో పని చేస్తున్న స్వీపర్లు,వాచ్మెన్ల సమస్యలు పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి ను నాయకులు కోరారు. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ స్వీపర్లు,వాచ్మెన్లతో ఫుల్ టైం పనిచేయించుకుంటూ పార్ట్ టైం వర్కర్లుగా రూ 4 వేల వేతనం ఇస్తూ అది కూడా నెలల తరబడి బిల్లులు పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో బతుకీడుస్తున్న వీరికి ఇప్పటికీ 3 నెలల వేతనాలు బకాయి ఉన్నాయన్నారు . కొంతమంది కార్మికుల వేతనాలు స్కూల్ హెచ్ఎం ఖాతాల్లో పడడం వలన కార్మికులు రకరకాల సమస్యలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. వేతనాలు హెచ్ఎంలు సరిగా ఇవ్వక ఇష్టానుసారం కార్మికులను మారుస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారనీ వివరించారు. ,వీరిని కట్టడిచేయాలంటే కార్మికుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా వేతనాలు జమ చేయాలని కోరారు. విధుల్లో 10 సంవత్సరాలు పూర్తి అయిన కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్య క్రమంలో ఏఐటియూసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి, నాయకులు అసేన్, నాగభూషణ,కుళ్ళాయప్ప,శివా,నాగేంద్ర బాబు, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేరుకు మాత్రమే డాబా.. జరిగేదంతా ఇష్టారాజ్యం..

**విశాలాంధ్ర-గార్లదిన్నె :** మండల పరిధిలో గల కొన్ని డాబాలు ఎటువంటి అనుమతులు లేకుండా నడిపిస్తున్నారు. ఎక్కడే గాని శుభ్రత లేకుండా ప్రజల ప్రాణాల పట్ల నిర్లక్ష్యత వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఎవరు ఏమైపోయినా పర్లేదు మాకు డబ్బు మాత్రమే కావాలన్నా విధానంలో ప్రవర్తిస్తున్నారు. ఇదిలా ఉంటే మరికొన్ని డాబాలలో మద్యం కూడా అక్కడే విక్రయిస్తూ డాబాకు వచ్చిన వారి దగ్గర డబ్బు లేకపోయినా అప్పు ఇచ్చి మరి వడ్డీలతో సహా వసూలు చేస్తున్నారన్న ఆరోపణ గట్టిగానే వినిపిస్తుంది. ఇవే కాకుండా ఇంకా ఏమైనా పెద్ద ఎత్తున జరుగుతున్నాయా అన్న అనుమానంలో గార్లదిన్నె మండల ప్రజలు ఉన్నారు. అధికారులు ఇలాంటి వాటిపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

## పౌష్టికాహారంపై అవగాహన

**విశాలాంధ్ర-గుంతకల్లు :** పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మస్తాన్ పేటలో కమ్యూనిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులు ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పావతి మాట్లాడుతూ, తల్లులకు సౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించారు. పిల్లలకు సెల్‌ఫోన్లు ఇవ్వకుండా పిల్లలతో ఎక్కువ సమయంనీ కేటాయించాలని, ఎండలు ఎక్కువగా ఉన్నందున పిల్లలను బయటకి పంపవద్దని వర్షాలు ఎక్కువగా వస్తున్నాయి కాబట్టి కుంటలు, కాలువలు, నీరు పారే ప్రదేశాలకు పిల్లలు పంపవద్దని తల్లులకు తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ఉల్లిగమ్మ, మహిళా పోలీస్ తస్లిం, అంగన్వాడి కార్యకర్తలు నాగవేణి, సుభాషిని, జూలియా, కుమారి, బాలింతలు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీకి వెళ్లిన కలెక్టర్ వినోద్‌కుమార్

**విశాలాంధ్ర-అనంతపురం:** కలెక్టర్ వినోద్ కుమార్ న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. యుపిఎస్సీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్ష-2025 మే 25వతేదీకి షెడ్యూల్ చేయడం జరిగింది. న్యూఢిల్లీలోని యుపిఎస్సీ, ఎంపీ హాల్ లో ఈనెల 23వతేదీన బుధవారం సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలకు సంబంధించి యుపిఎస్సీ సన్నాహక సమావేశం నిర్వహించనుండగా, అనంతపురం జిల్లా నుంచి ఈ సమావేశానికి కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, హాజరు కానున్నారు. దేశంలోని 77 జిల్లాల నుంచి జిల్లా కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొననుండగా, ఆంధ్రప్రదేశ్ నుంచి అనంతపురం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం జిల్లాల నుంచి ఆయా జిల్లాల కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొననున్నారు.

## ముగిసిన పౌష్టికాహార వారోత్సవాలు

**విశాలాంధ్ర-నార్పల :** మండల పరిధిలోని బొందలవాడ సెక్టార్ బందలవాడ మినీ సెంటర్‌లో సిడిపిఓ భారతి ఆదేశాల మేరకు పౌష్టికార వారోత్సవం ముగింపు కార్యక్రమం సెక్టర్వైజ్ నిర్వహించారు. గర్భిణీలు బాలింతలు అంగనవాడిలో అందజేసే పౌష్టికారాన్ని తీసుకోవాలని తెలిపారు. పోషకాహారం ప్రాముఖ్యతను, వివిధ రకాల పోషకాహారాలను అవి మన శరీరానికి ఎలా ఉపయోగపడతాయో తెలియజేశారు. అనంతరం పిల్లలకు అక్షర భాష్యం చేశారు. సూపర్వైజర్ మధుమాలిని, బొందలవాడ సెక్టార్‌లోని 28 మంది అంగనవాడీ టీచర్లు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్య

**విశాలాంధ్ర-గుంతకల్లు:** పట్టణంలోని ఎస్కేపి డిగ్రీ కళాశాల వెనక ఉన్న శ్రీ మంజునాథ కాలనీలో గోపాల్ టీచర్ ఇక్కడే నివాసముంటున్నారు ఆయన జొన్నగిరి గ్రామంలో ఎంపీపీ స్కూల్ టీఎస్ హెచ్చంగా విధులు నిర్వహిస్తున్నారు ఆయనకు నలుగురు సంతానం ముగ్గురు కూతుర్లు ఒక కొడుకు మూడో సంతానం సంగీత స్వరాజ్ ఎంటెక్ పూర్తి చేసింది ఈమె సాఫ్ట్వేర్ జాబ్‌కు పోవాలని చాలా రోజుల నుంచి అనుకున్నది కానీ వారి కుటుంబ సభ్యులు గవర్నమెంట్ జాబు కు ట్రై చెయ్ అని చెప్పారు. మూడు రోజుల నుండి ఈ ఘటనలు వారి మధ్య జరుగుతున్నాయి నిన్న రాత్రి కూడా జరిగింది ఉదయం బాత్రూం కు పోయి వస్తానని వెళ్లి ఎంతసేపటికి బయటకు రాకపోయేసరికి బాత్రూం డోర్ పగలగొట్టి చూసేసరికి వైరుతో గొంతుకు ఉరివేసుకొని ఉంది హుటాహుటిన ప్రభుత్వ హాస్పిటల్‌కి తీసుకొనిపోతే డాక్టర్ అప్పటికే చనిపోయిందని తెలిపారు. అనంతరం రూరల్ ఏఎస్ఐ శ్రీనివాసులు సమక్షంలో పోస్టుమార్టం చేసినారు.

## పి.హెచ్.ఆర్.సి గుర్తింపు కార్డులు పంపిణీ

**విశాలాంధ్ర-యాడికి:** మండల కేంద్రంలోని కోన రోడ్డు ప్రధాన కూడలిలో ఉన్న పీపుల్స్ హ్యూమన్ రైట్స్ కమిటీ కార్యాలయంలో మంగళవారం పీపుల్స్ హ్యూమన్ రైట్స్ స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ పేరం సుధాకర్‌రెడ్డి, పీపుల్స్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణస్వామి,పీపుల్ హ్యూమన్ రైట్స్ జిల్లా లేబర్ వింగ్ పార్లమెంటు ప్రెసిడెంట్ రంగారెడ్డి,, ఆధ్వర్యంలో ఐడీ కార్డులు, పంపిణీ చేశారు. ప్రజల సమస్యలను గుర్తించి, వారికి అన్ని విధాల సాయం అందించాలని సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో పీపుల్స్ హ్యూమన్ రైట్స్ కమిటీ సభ్యులు కె.బి.డి రామిరెడ్డి, లింగం చంద్రశేఖర్,కుండా లక్ష్మీనారాయణ, కాల్వ శ్రీనివాసులు, తిరుమలేశు, దాసరి గణేష్, పాల్గొన్నారు.

## ఉత్తమ సర్పంచిగా ఈశ్వరమ్మకు ప్రశంసా పత్రం

**విశాలాంధ్ర-యాడికి:** యాడికి, ప్రకృతి సహజ వనరులు.. సారధులు కార్యక్రమంలో భాగంగా మండలంలోని నిట్టూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంబంధిత అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ మంగళవారం ప్రకృతి సహజ వనరులు సారధులు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఈశ్వరమ్మ కు ఉత్తమ సర్పంచ్‌గా ప్రశంసాప్లపత్రం అందజేశారు.

## సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం ప్రారంభం

**విశాలాంధ్ర-రాప్తాడు:** గ్రామ పంచాయతీ పరిధిలోని మైనారిటీ కాలనీలో మెయిన్ రోడ్డులో సీసీ రోడ్డు, సీసీ మురుగు కాలువల నిర్మాణం ప్రారంభించామని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ రికార్డుల ప్రకారం మెయిన్ రోడ్డు 53 అడుగుల రోడ్డు ఉండగా ప్రజలకు ఇబ్బంది లేకుండా 46 అడుగులకు కుదించి సిసి రోడ్డు నిర్మాణ పనులు మొదలుపెట్టామన్నారు. ఎంపీడీఓతోపాటు ఈఓఆర్డీ ఆనంద్ ప్రసాద్, సర్పంచ్ సాకే తిరుపాలు, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ ఉన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి



**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** మండలంలోని క్రిష్టాపురం గ్రామానికి చెందిన ఎర్రిస్వామి(19) బళ్లారి విమ్స్ చికిత్స పొందుతూ మంగళవారం మద్యాహ్నం మృతి చెందినట్లు ఎస్ఐ నబిరసూల్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు.. క్రిష్టాపురం గ్రామానికి చెందిన మృతుడు ఎర్రిస్వామితో పాటు లేపాక్షి, లాలుస్వామి లు ముగ్గురు సోమవారం మద్యాహ్నం ద్విచక్రవాహ నంలో ఉప్పరహాల్ క్రాస్ నుండి స్వగ్రామానికి అతివేగంగా వేళ్తు ఎదురుగా వస్తునా ఆటోకు ఢీకొట్టారు. దీంతో ఆటో ద్విచక్ర వాహనం నడుపుతున్నా ఎర్రిస్వామికి బలంగా గాయాలు కాగా లాలుస్వామి, లేపాక్షిలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఆటో డ్రైవర్కు జిలాన్ కూడా గాయాలతో బళ్లారి చిమ్స్ లో చికిత్స పొందుతున్నాట్లు తెలిపారు. ఎర్రిస్వామికి తీవ్రగాయాలు కావడంతో బళ్లారి చిమ్స్కు తరలించగా అక్కడ చికిత్స పొందుతు మృతి చెందినట్లు తెలిపారు. బంధువులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని కేసు దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్ఐ తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 23, ఏప్రిల్ 2025



# గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి తక్షణ కృషి

## రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత

**విశాలాంధ్ర-పెనుకొండ :** గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. మంగళవారం రొద్దం మండలం కలిపి, పెదమంతురు, చిన్నమంతురు, చెరుకూరు, నల్లూరు, చొలేమర్రి పంచాయతీలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పట్టణంలోని రహదారులు భవనాల అతిథి గృహంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు గ్రామ సమస్యలను ఆమె దృష్టికి తేగా అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కరిస్తామని నాయకులకు హామీ ఇచ్చారు. పార్టీ ఆదేశించిన అన్ని కమిటీలను త్వరగా పూర్తి ఆదేశించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహా రావు, మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

**మంత్రిని కలసిన క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాస్ :** గుడ్ ఫ్రైడే రోజున సీఎం చంద్రబాబునాయుడు క్రైస్తవులకు మంచి శుభవార్త అందించారని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. పెనుకొండలోని రహదారులు భవనాలు అభివృద్ధి గృహంలో మంగళవారం టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామి దాస్, పలువురు పాస్టర్లు మంత్రి సవితమ్మ తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతేడాది మే నుంచి నవంబరు దాకా పెండింగ్ లోని పాస్టర్ల గౌరవవేతనాన్ని సీఎం చంద్రబాబునాయుడు విడుదల చేయడం సంతోషకరమన్నారు. త్వరలోనే సబ్సిడీ రుణాలు, విదేశీ విద్య, జెరూసలేం యాత్ర తదితర పథకాల అమలు చేస్తారన్నారు. కార్యక్రమంలో టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు, రాష్ట్ర కార్యదర్శి ఆంద్రూస్, క్రిస్టియన్ సెల్ నాయకులు శ్యామ్, శామ్యూల్,బైబిల్ మిషన్ పాస్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమైన సమాజం నిర్మించడమే లక్ష్యం

## కలెక్టర్ టి.ఎస్. చేతన్ .

**విశాలాంధ్ర-పుట్టపర్తి:** ఆరోగ్యమైన పిల్లలతో ఆరోగ్యమైన సమాజం నిర్మించడమే పోషణ అభియాన్ ప్రధాన లక్ష్యమని కలెక్టరు చేతన్ పేర్కొన్నారు. మంగళవారం సాయిఆరామం లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ పక్వాడ పోషణ ఆహార పక్షోత్సవాల ముగింపు కార్యక్రమాల భాగంగా జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పోషక వారోత్సవాలు ప్రాముఖ్యతను తెలియజేశారు. పోషణ పక్వాడ పోషకాహార పక్షోత్సవాలు - 2019 లో భారత ప్రభుత్వం ద్వారా ప్రారంభించారని, దేశమంతటా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడియస్ శాఖ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలతో పాటు సమాజాన్ని చైతన్య పరిచే దిశగా పలు అంశాలపై కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలతో పాటు గిరిజన తండాలలో పోషణ్ పక్వాడపై విస్తృతంగా అవగాహన చైతన్య కార్యక్రమాల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న పోషణ పక్వాడ పోషక ఆహార స్టాళ్లను కలెక్టర్ పరిశీలించారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

## ట్రాఫిక్ ఎస్ఐ ఎస్.వెంకట రాముడు

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలో ప్రస్తుతం ట్రాఫిక్ పెరగడం తో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ధర్మవరం ట్రాఫిక్ ఎస్ఐ ఎస్.వెంకట రాముడు తమ సిబ్బందితో పిఆర్టి సర్కిల్ వద్ద ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు లో ఎక్కడ పడితే అక్కడ ఆటోలు ఆపి ఇతర వాహనాలకు ఇబ్బంది కలిగించరాదన్నారు.

ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు వన్ టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణం లో ట్రాఫిక్ చర్యలు గైకొంటున్నామని అన్నారు. ప్రజలు కూడా తమ తమ ద్విచక్ర వాహనాలు ఎక్కడ పడితే అక్కడ ఉంచి ఇతరులకు అసౌకర్యం కలిగించరాదన్నారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీస్ శాఖ తో సహకరించాలన్నారు.

# సత్య సాయి మహా సమాధిని దర్శించుకున్న మంత్రి సవిత

**విశాలాంధ్ర-పుట్టపర్తి:** శ్రీ భగవాన్ సత్య సాయి బాబా మహా సమాధిని మంగళవారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ దర్శించుకున్నారు. ప్రశాంతి నిలయం చేరుకొని మహా సమాధి వద్ద కొద్దిసేపు ఆధ్యాత్మిక చింతనలో మునిగిపోయారు. అనంతరం సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్‌ను కలిసి బాబా 100 వ జయంతి నవంబర్ 23న జరగనున్న నేపథ్యంలో చేపట్టనున్న ఏర్పాట్లుపై చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సత్యసాయిబాబా 100వ జయంతి వేడుకలు రాష్ట్ర పండుగగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలియజేశారు. నవంబర్ లోపు ప్రభుత్వం తరఫున అందించే అన్ని సహాయ సహకారాలు అందుతాయని మంత్రి తెలియజేశారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడి

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** కొత్త చెరువులోనే పాత ఆంధ్ర బ్యాంకు వెనుక ఉన్న బోయ కాలనీ మేదర వీధి ముస్లిం కాలనీలలో లో వోల్టేజ్ సమస్య అధికంగా ఉన్నదని పలుమార్లు విద్యుత్ అధికారులకు చెప్పిన వారు పట్టించకపోవడంతో మంగళవారం విద్యుత్తు సబ్స్టేషన్‌ను కొన్ని నెలలుగా లో వోల్టేజ్ సమస్య అధికంగా ఉన్నదని వేసవికాలంలో ఇళ్లల్లో ఉండలేక చిన్నారులు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్తులో వోల్టేజ్ సప్లై అయినప్పుడు ఇళ్లల్లోనే ఫ్రిడ్జ్ టీవీలు ఫ్యాన్లు లైట్లుకాలిపోతున్న అన్నారు పలుమార్లు ఈ సమస్యను పరిష్కరించాలని చెప్పినా అధికారులు పట్టించుకోలేదన్నారు సమస్య పరిష్కరించి అంతవరకు ధర్నా నిర్వహిస్తామన్నారు. విద్యుత్తు ఏఈ వెంకటేష్ నాయక్, మాట్లాడుతూ గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్లు తక్కువగా ఉన్నందున కనెక్షన్లు అధికంగా ఉండడంతో లో వోల్టేజ్ సమస్య నెలకొన్నదని వీటి పరిష్కారానికి. జిల్లా విద్యుత్ అధికారులకు నివేదించామని త్వరలోనే ట్రాన్స్‌ఫార్మర్లు కొత్తవి ఏర్పాటు చేస్తామని వారికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు కేశవ, నారాయణస్వామి, టైలర్ కేసవ, ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

# మేడే జయప్రదం చేయండి..

**విశాలాంధ్ర-పెనుకొండ :** మే డేను జయప్రదం చేయాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కామ్రేడ్ రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఎందరో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తుండటంతో కార్మికులు చాలా నష్టపోయారని పేర్కొన్నారు. పెట్టుబడిదారుల తరపున వకాల్తా పుచ్చుకొని 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్పు చేయడం దారుణం అన్నారు. సంఘటితంగా కేంద్ర విధానాలపై కార్మిక వ్యతిరేక పద్ధతులపై పోరాటం చేసి హక్కులు సాధించుకుందామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వెంకటేష్, నరసింహ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వెంకటేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కరణ్, మనీ, రాజు, ఇంద్ర పాల్గొన్నారు.

# తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

**విశాలాంధ్ర- గుడిబండ :** మండలలోని జమ్మల బండ గ్రామంలోని కొల్లాపురం మహాలక్ష్మి బీసీ కాలనీలో దాదాపు 80 కుటుం బాలకు చెందిన మహిళలు తాగునీటి కోసం ఖాళీ బిందెలతో మడకశిర అమరాపురం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ క్రమంలో ప్రధాన రహదారిపై వెళ్లి వాహనాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మహిళలు మాట్లాడుతూ రైతుల బోరుబావులకు వెళ్లి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని గ్రామపంచాయతీ అధికారులు ప్రజా ప్రతినిధులు ఎన్ని సార్లు విన్నవించిన తాగునీటి సమస్య పరిష్కారంలో విఫలమయ్యారని వాపోయారు. ఎంపీడీవో గంగాధర్ మాట్లాడుతూ ఆర్డబ్ల్యు ఎస్ అధికారు లతో చర్చించి రెండు మూడు రోజులో తాగునీటి సౌకర్యం కల్పిస్తామని తెలియజేయడంతో మహిళలు శాంతించారు.

# స్కౌట్స్ యూనిట్లు ప్రారంభం

**విశాలాంధ్ర-అగళి :** స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో మంగళవారం భారత్ స్కౌట్స్ యూనిట్లను మంగళవారం ఎంఈఓ చంద్రశేఖర్ నాయుడు ప్రిన్సిపాల్ జాఫర్‌లు ప్రారంభించారు. భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం శ్రీ ( ప్రైమ్ మినిస్టర్ స్కూల్ రైజింగ్ ఫర్ ఇండియా ) స్కీంలో భాగంగా మన రాష్ట్రంలో మొదటి విడతగా దాదాపు 662 పాఠశాలలో భారత్ స్కౌట్స్ గైడ్ కార్యక్రమం ప్రవేశపెట్టారని అందులో భాగంగానే ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్‌తో బాలురకు ఒక ఉపాధ్యాయుడు (స్కౌట్ మాస్టర్‌గా) బాలికలకి ఒక ఉపాధ్యాయురాలు (గైడ్ మాస్టర్) జనవరి లో హిందూపూర్‌లో శిక్షణ ఇచ్చి, ప్యాట్రల్ లీడర్‌కి ఏప్రిల్ 2 నుండి 6 వరకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం పిల్లలందరికీ స్కౌట్ యూనిఫాంను పంపిణీ చేసారు. సేవాభావం, క్రమశిక్షణ కలిగి ఉండాలని తెలిపారు.

# 28వ నుండి వేసవి శిక్షణ తరగతులు

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** ఈనెల 28వ తేదీ నుండి జూన్ 6వ తేదీ వరకు విద్యార్థులకు గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి కే.జయరాం తెలిపారు. ఈ శిబిరంలో విద్యార్థులకు కథలు, పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు, చిత్రలేఖలు, పేపర్ హార్ట్ లో, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# పఠన సామాగ్రి పంపిణీ

**విశాలాంధ్ర-నంబులపూలకుంట :** భవిత పాఠశాలలో చదివే విద్యార్థులకు మంగళవారం స్థానిక జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుడు రామాంజులు యాదవ్ పఠన సామగ్రిని పంపిణీ చేశారు. ఎన్‌పి కుంట ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల ఎందులోనూ తక్కువ కాదని, పట్టుదలతో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. దాత రామాంజులు యాదవ్ మాట్లాడుతూ పిల్లలు ఆత్మస్థైర్యం ఆయుధంగా భవిష్యత్తు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, శివయ్య, గోవర్ధన్ రెడ్డి, రమణా నాయక్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బడిఈడు పిల్లలను బడిలో చేర్చాలి

**విశాలాంధ్ర-ఓడిసి రూరల్:** ప్రాథమిక పాఠశాలల పరిధిలో ఉన్న బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని కోరుతూ తంగేడు గుంట, బలిజపల్లి ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మంగళవారం అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో వున్న సదుపాయాలు గురించి వివరించారు. తంగేడు కుంట ప్రాథమిక పాఠశాల మోడల్ ప్రైమరీ పాఠశాలల గా మార్పు చెందిందని ఈ పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని ప్రభుత్వా నియామకం చేపడుతున్న సందర్భంగా మోడల్ ప్రైమరీ స్కూల్లో విద్యార్థులను చేర్చి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ప్రధానోపాధ్యాయులు వెంకట చలమయ్య, బలిజ పల్లి ప్రధానోపాధ్యాయులు కట్టుబడి గౌస్ లాజమ్ అన్నారు.

# మా సమస్యలు పరిష్కరించండి

**విశాలాంధ్ర-పుట్టపర్తి:** సమస్యలు పరిష్కరించాలని సిహెచ్‌ఓలు కోరారు. మంగళవారం కలెక్టరేట్ ముందు సి హెచ్ ఓ లు నిరసన తెలియజేశారు. శాంతియుతంగా నిరసనలు తెలియజేస్తున్న మా సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.సంవత్సరానికి 69 వేల రూపాయలు నష్టపోతున్నామని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం 5 శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని,ఆర్థికమైన మరియు ఆర్థికేతర సమస్యలను తీర్చే విధంగా హామీ ఇవ్వాలన్నారు. చాలీచాలని వేతనాలతో అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ డిమాండ్ లను తీర్చే వరకు మేము శాంతియుతమైన నిరసనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించి ఇన్సెంటివ్ లు సకాలంలో చెల్లించాలని వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా సిహెచ్‌ఓలు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి వైఖరి తీరు సరికాదు

## డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

**విశాలాంధ్ర-ముదిగుబ్బ:** మే నెల2వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతికి శంఖుస్థాపన కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీరావడం హర్షనీయమైనప్పటికీ చెయ్యాలి చెల్లి పెళ్లి మళ్ళీ మళ్ళీ అన్నట్లుంది అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్.తులసి రెడ్డి ముదిగుబ్బలో మీడియా సమావేశంలో ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఒకసారి శంఖు స్థాపన చేశారు. 2015 అక్టోబర్22 న విజయదశమి నాడు అమరావతి ప్రాంతంలోని ఉద్దండ రాయునిపాలెం వద్ద ప్రజల సమక్షాన పార్లమెంటు మట్టి,యమునా నది నీటిని తెచ్చి నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి హోదాలో శంఖు స్థాపన చేశారు. మళ్ళీ మే 2 న అదే పనికి శంఖు స్థాపన చేయబోతున్నారు. శంకుస్థాపన చేసి 10 సంవత్సరాలు అయినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా వుండిపోయాయి. నిధుల కొరత కారణం విభజన చట్టం సెక్షన్ 94 ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులు గ్రాంట్ రూపం లో కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాలి. 10 సంవత్సరాలలో కంటి తుడుపుగా కేవలం రు 2500 కోట్లు మాత్రమే ఇచ్చింది. ఇవ్వాల్సింది కొండంత,ఇచ్చింది గోరంత. దీనికి తోడు రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదా,రాయలసీమ,ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ,కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యం లో ఉక్కు కర్మాగారం, దుగరాజ పట్నం ఓడరేవు తదితర అంశాలన్నీ అపరిష్కృతంగా ఉన్నాయి. మే 2 న శంఖుస్థాపన సందర్భంగా పైన పేర్కొన్న అంశాలపై ప్రధాన మంత్రి ప్రకటన చేయాలని, రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులు గ్రాంట్ రూపం లో కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు నిస్సార్ అహ్మద్,ప్రభాకర్, గంగయ్య, అనిల్ కుమార్, అమర్‌నాథ్ రెడ్డి,ఉత్తన్న, నాగరాజు, వినయ్ పాల్గొన్నారు.

# కార్మిక కట్టాలు లేబర్ కార్డు ఉపయోగాలు తెలుసుకోండి

## ఉమ్మడి జిల్లా లేబర్ అసిస్టెంట్ కమిషనర్ సూర్యనారాయణ.

**విశాలాంధ్ర-ధర్మవరం:** కార్మిక చట్టాలు, లేబర్ కార్డు ఉపయోగాలు ప్రతి కార్మికుడు తెలుసుకోవలసిన అవసరం ఉందని ఉమ్మడి జిల్లా లేబర్ అసిస్టెంట్ కమిషనర్ సూర్యనారాయణ, ధర్మవరం లేబర్ ఆఫీస్ ఇంచార్జ్ నరేష్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ఆఫీస్ నందు గల ఎన్జీవో హోమ్ లో కార్మిక చట్టాల అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక చట్టాల గురించి, కార్మికులకు లేబర్ కార్డు చేయించుకోవడం వల్ల వాటి వల్ల ఉపయోగాలు, సంక్షేమ పథకాలు గురించి కార్మికులకు తెలియజేయడం జరిగింది అని తెలిపారు. కార్మిక చట్టాలు కార్మికుల శ్రేయస్సు కొరకు రూపొందించబడిందని తెలిపారు. కార్మికుల చట్టాలు కార్మికుల శ్రేయస్సుకు ఉపయోగపడతాయని తెలిపారు. కాబట్టి కార్మికులందరూ కూడా ఇటువంటి సభలో తెలుసుకున్న విషయాలను అందరికీ తెలిపినప్పుడే అది సత్ఫలితాలను ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, ప్లంబర్ ఎలక్ట్రీషన్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, గోవిందరాజులు, అన్నం లక్ష్మీనారాయణ, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, నాగేంద్ర, తాజుద్దీన్, సుబ్బయ్య, మసూద్, చిన్న, రామకృష్ణ, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజీవీబీ వద్ద సిపిఐ నాయకుల నిరసన

**విశాలాంధ్ర-తలుపుల:** స్థానిక మేజర్ పంచాయతీలో ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వద్ద స్థానిక సిపిఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రైతుల వద్ద రెన్యువల్ సంబంధించిన డబ్బు కట్టించుకొని వారికి రెన్యువల్ చేయకుండా మేనేజర్ రైతులకు పలు విధాలుగా ఇబ్బంది పెడుతున్నారని అంతే కాకుండా డి పట్టా ఉన్న పాసుబుక్కులను పక్కన పెట్టారంటూ సిపిఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే బ్యాంకు మేనేజర్ రైతులకు రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి జగలి ఈశ్వరయ్య దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అంజన్ బాబు మండల సహాయ కార్యదర్శి సిద్దయ్య ఖాదర్ బాషా తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమికోన్నత పాఠశాలలో గుర్తింపు

**విశాలాంధ్ర-బుక్కపట్నం:** మండల పరిధిలోని నార్సింపల్లి, బుచ్చయ్య గారి పల్లి, కొత్తకోట లోని ప్రాథమిక పాఠశాలలు ఇకనుంచి ఆదర్శ ప్రాథమికోన్నత పాఠశాలలుగా కొనసాగుతాయని ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు. మండల పరిధిలోని మూడు పాఠశాలలకు ప్రభుత్వం ప్రాథమిక ఉన్నత పాఠశాల గుర్తింపు ఇచ్చిందని దీనిద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఎంఈఓ మోహన్ బాబు, ఎస్ఎంసి చైర్మన్ శిల్పా పాల్గొన్నారు.

# సారా తయారీ బెల్లం ఊట ధ్వంసం

**విశాలాంధ్ర-బుక్కపట్నం:** మదిరే బైలు గ్రామ పరిసర ప్రాంతాల్లో ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించి 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు. పక్కా సమాచారంతో మంగళవారం మదిరే బైలు గ్రామ సమీప ప్రాంతాలలో బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అశోక్, సోమశేఖర్‌ను అరెస్ట్ చేసి ఎ సారా తయారీకి ఉపయోగించే బెల్లం ఊట ధ్వంసం చేసి, 15 లీటర్ల సారా, 30 కేజీల బెల్లం సీజ్ చేశామన్నారు సహకరించే చిన్నప్ప, రామాంజనేయులు, బెల్లం సరఫరా దారుడు ఇజాజ్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ శాఖ అధికారులు నరసింహులు, నాగభూషణ, సురేష్‌బాబు, ప్రసాద్, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**విశాలాంధ్ర-హిందూపురం :** పట్టణంలోని పైప్లైన్ రోడ్డు విద్యానగర్ లోగల ఉషోదయ (బాలాజీ )విద్యావిహార్ పాఠశాలలో మంగళవారం యుకేజి, 5వ తరగతి విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో ధ్రువపత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు. కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, చదువు విద్యార్థులకు చక్కని భూషణం, ప్రాథమిక స్థాయిలో విద్య చక్కగా నేర్చుకున్నప్పుడే పై స్థాయిలో ఉన్నత స్థాయి అధిరోహించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాలల కరస్పాండెంట్ కె.శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయులు రవీంద్ర రెడ్డి, ఏఓ అరుణకుమారి పాల్గొన్నారు.

# ఘనంగా ధరిత్రి దినోత్సవం..

**విశాలాంధ్ర-ధర్మవరం :** పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల బ్రహ్మకుమారిస్ సంస్థలో ఆర్కే రాధా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ధరిత్రి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ప్రాణికి సురక్షితంగా, స్వేచ్ఛగా, ఆనందంగా జీవించడానికి ఆధారమైనది భూమి అని ఈ భూమాత తన భూగర్భంలో సర్వ ఖజానాలు, సర్వ సంపదలను దాచుకున్న పుడమ తల్లి భూమాత అని తెలిపారు. అయితే మానవుడు స్వార్థపూరితమైన స్వలాభాల కోసం, పుడమితల్లిని రోదింప చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మానవుడు తన విషపూరితమైన ఆలోచనలతో పుడమి తల్లిని విషపూరితంగా కలుషితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మనందరం ప్రకృతిని ప్రేమిస్తూ ప్రపంచాన్ని నందనవనంగా మార్చుకోవాలని తెలిపారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి

**విశాలాంధ్ర-కొత్తచెరువు :** జిల్లా వ్యాప్తంగా కార్పొరేటర్ ప్రైవేటు విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ముందస్తు అడ్మిషన్ నిర్వహిస్తున్నందున వాటిపైన తక్షణమే చర్యలు తీసుకోవాలని. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు విష్ణువర్ధన్, తెలిపారు. డీఈవో కార్యాలయంలో ఏడి రామకృష్ణకు, వినతపత్రం అందజేశారు. వేసవి సెలవుల్లో ప్రైవేటు విద్యా సంస్థలు ప్రచారాలు చేయడం వల్ల ప్రభుత్వ విద్యా సంస్థలలో అడ్మిషన్లు తగ్గుతాయన్నారు. అలాంటి కార్యక్రమాలు నిర్వహించే వారిపైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీలోకి భారీగా చేరికలు..

**విశాలాంధ్ర-ధర్మవరం:** ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న పథకాలను ఆకర్షితులై బిజెపి పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని ధర్మవరం నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. మంగళవారం 11వ వార్డు బిజెపి నాయకులు లాయర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో 11వ వార్డు వైసిపి పార్టీకి చెందిన బీసీ సామాజిక వర్గ నాయకులు నరేష్ హేమలత నాగలక్ష్మి వారి అనుచర వర్గంతో బిజెపి పార్టీలో చేరారు. వారికి హరీష్ బాబు పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. తదుపరి మాట్లాడుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి తన తండ్రి పేరు మీద కాలనీ ఏర్పాటుచేసిన అందులో కనీస వసతులు కూడా కల్పించలేకపోవడం దారుణమని తెలిపారు. ధర్మవరం ప్రజలను కేతిరెడ్డి కబ్జాలు, దందాలతో ఇబ్బందులకు గురి చేసేవాడని తెలిపారు. గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ పొందాలంటే నాయకుల సిఫార్సులతోపాటు కమిషన్లు చెల్లించాల్సిన ఉండేదని తెలిపారు. వైసీపీ బెదిరింపులకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని ధర్మారం ఎమ్మెల్యే, మంత్రి సత్య కుమార్ యాదవ్ నిరంతరం అందరికీ అండగా ఉంటాడని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు జి. చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, రూరల్ మాజీ అధ్యక్షులు భక్తవత్సల నాయుడు, బిల్లే శ్రీనివాసులు, కృష్ణాపురం జమీర్, డోలా రాజారెడ్డి, పోతుకుంట రాజు, నాగరత్నమ్మ, వరలక్ష్మి, విజయలక్ష్మి రూప తదితరులు పాల్గొన్నారు.

# వర్క్ అడ్జస్ట్మెంట్ ఉపాధ్యాయులకు సన్మానం

**విశాలాంధ్ర-ధర్మవరం:** గత సంవత్సరం 10వ తరగతి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని సంజయ్ నగర్‌లో గల బిఎస్ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో వర్క్ అడ్జస్ట్మెంట్ టీచర్లుగా ఐదుగురు ఉపాధ్యాయులను ఎంఈఓ ద్వారా నియామకాలు జరిగాయి. ఆ ఉపాధ్యాయులు తమదైన శైలిలో పదవ తరగతి విద్యార్థులకు చక్కటి విద్యను అందిస్తూ, మంచి నడవడికలు కూడా నేర్పడం జరిగింది. వీరు చేసిన సేవను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు గోవిందు, నాగేంద్రకుమార్, కవిత, సుజాతమ్మ, అశ్వినిలను హెడ్మాస్టర్ ఉమాపతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య

**విశాలాంధ్ర-ధర్మవరం:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి పేర్కొన్నారు. మంగళవారం అధికారుల ఆదేశాల మేరకు విద్యార్థుల ప్రవేశాల కోసం ఇంటింటా కరపత్రాలతో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రశాంతి మాట్లాడుతూ పట్టణంలోని పోతుకుంట రోడ్డు దుర్గా నగర్ సుందరయ్య నగర్ రేగాటిపల్లి రోడ్డు నందుగల విద్యార్థుల ఇండ్లకు, తల్లిదండ్రుల పనిచేసే చోటుకు వెళ్లి ప్రభుత్వ కళాశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రభుత్వ కళాశాలలో లభించే ఉపయోగాలు, వసతి, నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం ఉచిత పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. ఎంపీసీ విద్యార్థులు బయాలజీ ఆర్ట్స్ సబ్జెక్ట్స్ అలాగే బైపిసి విద్యార్థులు మాథ్స్ ఆర్ట్స్ సబ్జెక్టులు అలాగే ఆర్ట్స్ విద్యార్థులు మాథ్స్ బయాలజీ సబ్జెక్టు ఎన్నిక వంటి సంస్కరణలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇటువంటి అవకాశాన్ని తల్లిదండ్రులు తమ పిల్లలకు తెలియజేసి ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని తెలిపారు.

**కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రవేశాల ప్రచారం...** హెడ్మాస్టర్ మేరీ వర కుమారి....ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే ఉత్తమ బోధన విద్యార్థులకు తప్పక అందించడం జరుగుతుందని హెడ్మాస్టర్ మేరీ వర కుమారి తెలిపారు. పట్టణములోని కొత్తపేటలో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి కొత్తపేటలోని పలు వార్డులలో ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు చేర్పించాలని కోరుతూ తమ ప్రచారాన్ని కొనసాగించారు. హెడ్మాస్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలలో ప్రత్యేకతలను వివరిస్తూ నూరు శాతం ఇంగ్లీష్ మీడియం లో బోధన అడ్మిషన్ ఫీజు కూడా లేదని వారు స్పష్టం చేశారు. తల్లికి వందనం పథకం వర్తింపు కాయము అని ప్రతి రోజు నాణ్యమైన భోజనాన్ని పంపిణీ చేస్తున్నామని మూడు జతల యూనిఫారం ఉచితముతో పాటు టెక్స్ట్ బుక్కులు కూడా ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. విశాలమైన తరగతి గదులతో పాటు ప్రతిరోజు యోగా వ్యాయామం ఆటలు కూడా నేర్పడం జరుగుతోందని తెలిపారు. ప్రతి నెల ఉచిత వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఒత్తిడి లేకుండా చదువుకునేలా ప్రోత్సహించడం మా ప్రత్యేకతని స్పష్టం చేశారు. ప్రభుత్వ బడులలో చదువులు మీ పిల్లల జీవితానికి వెలుగులు అవుతాయని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 23, ఏప్రిల్ 2025

## ఎన్.సి.సి విద్యార్థులకు పరికరాలు అందజేత

**విశాలాంధ్ర-పామిడి:** పామిడి పట్టణంలోని టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఎన్ సిసి సూచిక బోర్డును ఏర్పాటు చేయడమైనది అదే విధంగా ఎన్ సిసి ప్రథమ సంవత్సరపు అభ్యర్థులకు యూనిఫాం, ట్రాక్ సూట్,టీ షర్టు, డిఎంఎస్ షూ, ప్రీటిషూ, ఇతర సామాగ్రిని ఎన్‌సిసి విద్యార్థులకు అందజేయడం జరిగినది.ఎన్ సిసి ఉనికిని ప్రాధాన్యతను గూర్చి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి (ఈవో) ఎం గోపాల్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకుమార్, ఎన్ సిసి అధికారి రామాంజనేయులు పత్ర శ్రీనివాసులు, మేజర్ లక్ష్మీ నారాయణ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## మూఢ నమ్మకాలు వీడితే బంగారు భవిష్యత్తు ...

**విశాలాంధ్ర-నంబులపూలకుంట:** మండల పరిధిలోని గౌకనపల్లి గ్రామంలో ఈనెల 18వ తేదీనప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్రపూజలు చేసిన విషయం అందరికీ తెలిసిందే, ఈ ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురై విద్యార్థులను బడికి పంపకపోవడంతో బిజెపి నాయకులు షేక్ సమీవుల్లా కల్పించుకుని ఉపాధ్యాయులు మండల స్థాయి అధికారులతో చర్చించి మంగళవారం గౌకనపల్లి ప్రభుత్వ పాఠశాలలో మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వలి భాషా , ఎంపీడీవో అంజనప్ప, ఎం ఈ ఓ సుబ్బి రెడ్డి పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామస్తులకు, యువతకు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. ఇలాంటి వాటిని నమ్మి విద్యార్థుల భవిష్యత్తును పాడు చేయొద్దని, పిల్లలను బాగా చదివించి ప్రయోజకులను చేయాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సమీవుల్లా, ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ రామ గంగిరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు గురువి రెడ్డి, మాజీ వి ఆర్ ఏ ఓబులరెడ్డి , రఘు రెడ్డి, రాజా రెడ్డి, పెద్ద బయప్ప, సూరయ్య స్వామి, బిజెపి నాయకులు యం సమీవుల్లా, షేక్ మహబూబ్ బాషా, టీడీపీ నాయకులు హనుమంత రెడ్డి, స్కూల్ చైర్మన్ యం మహబూబ్ బాషా, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నీటి ట్యాంక్ నుంచి పొంచిఉన్న ప్రమాదం..

### కనేకల్‌లో కూలడానికి సిద్ధంగా ఉన్న ట్యాంక్ భయాందోళనలో గ్రామస్తులు

**విశాలాంధ్ర-కణేకల్లు:** కనేకల్ గ్రామంలో ఉన్న ఈ నీటి వాటర్ ట్యాంకు నేడో రేపు కూలడానికి సిద్ధంగా ఉన్నదని పాఠశాలల ఉపాధ్యాయులు ప్రజలు అందరూ చెబుతున్నారు. ఈ వాటర్ ట్యాంక్ చుట్టూ ఒక ప్రక్కన బాలికల హైస్కూలు .వెనుక పక్కన కూడా పాఠశాల . ఇంకో ప్రక్కన చిన్న పిల్లల పాఠశాల మరియు ఇంకో పక్కన గ్రామ పంచాయతీ కార్యాలయం ఈ వాటర్ ట్యాంక్ చుట్టూ చిన్నపిల్లల పాఠశాలలో ఉన్నవి అందులోనూ ఈ పాత వాటర్ ట్యాంకు లో నుండి అప్పుడప్పుడు సిమెంటు పెచ్చులు ఊడి కొద్దికొద్దిగా రాలి కిందకు పడుతున్నాయని అటు పోతున్న ప్రజలు కూడా చెబుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే కొన్ని రోజుల తర్వాత ఏదో ఒక రోజున ఈ వాటర్ ట్యాంక్ కూలిన చాలా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని కూడా బాలికల పాఠశాల హెడ్మాస్టర్ మల్లికార్జున్ కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు చుట్టూ చదువుతున్న పాఠశాల పిల్లలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## ఏఐవైఎఫ్ పోరాట ఫలితమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

### ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్

**విశాలాంధ్ర-అనంతపురం:** ఏఐవైఎఫ్ పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారని ఏఐవైఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం సీపీఐ కార్యాలయంలో సంతోష్‌కుమార్ విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ డీఎస్సీ అభ్యర్థులకు చెప్పు కోవచ్చు కానీ కొన్ని జిల్లాలకు తక్కువ పోస్టులు ఉన్నాయన్నారు. అందులో డీఎస్సీ ఎస్జీటీ పోస్టులు తక్కువ ఉన్న జిల్లాలు శ్రీకాకుళం జిల్లా ప్రకాశం జిల్లా నెల్లూరు జిల్లా అనంతపురం జిల్లా పోస్టులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇది డీఎస్సి అభ్యర్థులకు చాలా బాధాకరం అన్నారు. రాష్ట్రంలో 29 వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీలు ఉండగా కేవలం 16,347 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకుని మరిన్ని పోస్టులు పెంచేలా పునరాలోచన చేయాలన్నారు. జిల్లాకు ఒకే పేపర్ ఉండేలా చర్యలు తీసుకోవా లన్నారు. నోటిఫికేషన్‌కు సంబంధించి భవిష్యత్తులో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. 7"సంవత్సరాలలో నోటిఫికేషన్ విడుదల కాలేదని అభ్యర్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని వయో పరిమితి 47 సంవత్సరాలకు పెంచాలని కోరారు. పీఈటీ పోస్టుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. పరీక్ష గడువు తక్కువగా ఉందని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని కనీసం 70-90 రోజులు అయినా పెంచాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రేష్, జిల్లా కోశాధికారి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు దేవ, సహాయక కార్యదర్శి ధనుం జయ్, ఉరవకొండ మండల కార్యదర్శి నవీన్ పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మెట్టు

**విశాలాంధ్ర-డి.హీరేహాళ్ :** మండలంలోని తిమ్మాలాపురం గ్రామం లో ఆంజనేయస్వామి నూతన విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమానికి మంగళవారం రాయ దుర్గం వైసిపి సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి తిమ్మాలాపురం గ్రామంలో గంగిపూజ, గౌరీపూజ, మహా హోమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో స్థానికులు ఆనంద్ జిల్లా నియోజక వర్గం నుండి ఎన్నుకోబడిన వివిధ అనుబంధ కమిటీల అధ్యక్షులు, నాయకులు, వైసీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు...

## సహజ వనరులు సారధులుగా వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా ఎంపిక

**విశాలాంధ్ర-ఉరవకొండ:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫౌండేషన్ ఫర్ ఎకాలజికల్స్ సెక్యూరిటీ (ఎఫ్ఈఎస్) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సహజ వనరుల సారదులుగా వజ్రకరూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మోనాలిసాని ఎంపిక చేశారు. మంగళవారం విజయవాడలో పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ చేతుల మీదుగా సర్పంచ్ గౌరవప్రదమైన ప్రశంసా పత్రం అందుకున్నారు. భవిష్యత్ తరాలకు ప్రకృతి వనరులు సహజ వనరులు పర్యావర ణాన్ని కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె తెలిపారు. మోనాలిసా ఎంపిక పట్ల వజ్రకరూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, కమలమ్మ, శివాజీ నాయక్ హర్షం వ్యక్తం చేశారు.

## పోషణ పక్వాడ ముగింపు..

**విశాలాంధ్ర-పామిడి :** మండలంలోని సొరకాయలపేట గ్రామంలో సీడీపీఓ భారతి, సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మల ఆధ్వర్యంలో మంగళవారం పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కళాజాతర వారిచే ఆట పాటల రూపంలో ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.

## సమయానికి హాజరుకాని పంచాయతీ అధికారులు...

**విశాలాంధ్ర-కణేకల్లు :** పంచాయతీ కార్యాలయంలోని సిబ్బంది ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నారు. వీరిని అడిగే నాథుడే కరవయ్యారు. ఉదయాన్నే రావాల్సిన సిబ్బంది 11 గంటలైనా కార్యాలయంలో కనిపించరు. ఇష్టానుసారంగా వస్తూ పోతూ ఉంటారని ప్రజలు చెబుతున్నారు. పర్యవేక్షించే అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం వలన సిబ్బంది ఆడిందే ఆటగా మారింది. ఇకనైనా అధికారులు తమ విధులకు సరైన సమయానికి రావాలని కోరుతున్నారు.

## కామ్రేడ్ లెనిన్ జయంతి వేడుకలు

**విశాలాంధ్ర-పెనుకొండ :** ప్రపంచానికి సోషలిజమే ప్రత్యామ్నాయమని ఆచరణ ద్వారా నిరూపించిన కమ్యూనిస్టు సిద్ధాంతకర్త కామ్రేడ్ లెనిన్ 155 జయంతి పెనుకొండ సిఐటియు కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రాంభూపాల్ హాజరై మాట్లాడుతూ నేటి భారతదేశ మతోన్మాద రాజకీయాలకు కామ్రేడ్ లెనిన్ చూపిన బాట చాలా అవసరం చిన్నప్పటి నుంచి యువకుడిగా విద్యార్థిగా మార్క్సిజాన్ని లెనిన్ నిజాన్ని అధ్యయనం చేసి ఆచరణలో అమలు చేసి రష్యాలో మహత్తర సోషలిజాన్ని స్థాపించిన వ్యక్తి కామ్రేడ్ లెనిన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరి, బాబావలి, గంగాధర్, మహబూబ్ బాషా, బావమ్మ తిప్పన్న, ఊతప్ప, తిప్పన్న పాల్గొన్నారు.

## తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో మెరిసిన ఆటో డ్రైవర్ కుమారుడు

**విశాలాంధ్ర-నంబులపూలకుంట:** మండల పరిధిలోని పి కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ సొంగ రెడ్డప్పరెడ్డి కుమారుడు సొంగ భరత్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం విడుదలైన ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి రికార్డు సృష్టించాడు. ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న రెడ్డప్పరెడ్డి తన కుమారున్ని హైదరాబాదులోని మాదాపూర్ శ్రీ చైతన్య కళాశాలలో చదివించా నన్నాడు. విషయం తెలుసుకున్న పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## ఘనంగా దగ్గుపాటి పురందేశ్వరి జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర-యాడికి:** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి జన్మదినం సందర్భంగా మంగళ వారం యాడికి బిజెపి మండల అధ్యక్షుడు వద్ది రాజశేఖర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు పుట్టినరోజు పురస్కరించుకుని పేదలకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర రాయలసీమ జోనల్ ఇంచార్జ్ రామాంజనేయులు జిల్లా ప్రధాన కార్యదర్శి శివ సంజీవరాయుడు చేనేత జిల్లా కన్వీనర్ నారాయణస్వామి ఓ బి సి ఐటీ సెల్ కన్వీనర్ మంజునాథ గౌడ్, ఓబిసి జిల్లా కార్యదర్శి మురళీకృష్ణ, తాడిపత్రి పట్టణ అధ్యక్షుడు కృష్ణమోహన్, ఓబిసి యాడికి మండల ప్రధాన కార్యదర్శి కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనహాళ్ బాలకల హాస్టల్ మంజూరు

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** మండల కేంద్రంలో బిసి బాలికల హాస్టల్ మంజూరు అయ్యినట్లు ఎంఈఓలు వీరన్న, మల్లికార్జున, సింగల్ విండో మాజి అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున తెలిపారు. ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శొరవతో రూ.1.90 కోట్లు వ్యయంతో మంజురు అయ్యినట్లు తెలిపారు. ఇప్పటికే టెండర్ల పూర్తి అయ్యినట్లు చె ప్పారు. మండల కేంద్రంలో బాలికలకు హాస్టల్ లేకపోవడం, వివిద గ్రామాల నుండి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో పేద, మధ్య తరగతి బాలికలు విద్యకు దూరమవుతున్నారు. కాలవ శ్రీనివాసులు ప్రత్యేక చొరవ చూపి హాస్టల్ ఎర్పాటుకు చర్యలు తీసుకోన్నారని కొత్తపల్లి మల్లికార్జున తెలిపారు. త్వరలో పనులు మంజురువుతున్నాట్లు ఆయన చె ప్పారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడి ..

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** కొత్త చెరువులోనే పాత ఆంధ్ర బ్యాంకు వెనుక ఉన్న బోయ కాలనీ మేదర వీధి ముస్లిం కాలనీలలో లో వోల్టేజ్ సమస్య అధికంగా ఉన్నదని పలుమార్లు విద్యుత్ అధికారులకు చెప్పిన వారు పట్టించకపోవడంతో మంగళవారం విద్యుత్తు సబ్స్టేషన్‌ను కొన్ని నెలలుగా లో వోల్టేజ్ సమస్య అధికంగా ఉన్నదని వేసవికాలంలో ఇళ్లల్లో ఉండలేక చిన్నారులు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్తులో వోల్టేజ్ సప్లై అయినప్పుడు ఇళ్లల్లోనే ఫ్రిడ్జు టీవీలు ఫ్యాన్లు లైట్లుకాలిపోతున్న అన్నారు పలుమార్లు ఈ సమస్యను పరిష్కరించాలని చెప్పినా అధికారులు పట్టించు కోలేదన్నారు విద్యుత్తు ఏఈ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ట్రాన్సుఫార్మర్లు తక్కువగా ఉన్నందున కనెక్షన్లు అధికంగా ఉండడంతో లో వోల్టేజ్ సమస్య నెలకొన్నదని జిల్లా విద్యుత్ అధికారులకు నివేదించామని త్వరలోనే ట్రాన్సుఫార్మర్లు కొత్తవి ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రజలు కేశవ, నారాయణస్వామి, టైలర్ కేసవ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం

**విశాలాంధ్ర-అగళి :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వర్క్ అడ్జస్ట్మెంట్ పాఠశాలలో ఒక సంవత్సరం పాటు పని చేసిన సోషల్ టీచర్ పెద్దన్న తెలుగు టీచర్‌గా పనిచేసిన ఎ.నిర్మలమ్మా ను హెచ్ ఎం వరద రాజులు ఉపాధ్యాయులు ఉమేష్,షబ్బీర్, నాగేంద్రబాబు, జిలాన్, నాగార్జున, శుహాసిని, పవనకుమార్,భరత్, రాజశేఖర్, రాజరత్నమ్మ, ఘనంగా సన్మానించారు.

## బ్యూటీ అండ్ వెల్నెస్ ఇంటర్న్ షిప్ సర్టిఫికెట్ పంపిణీ

**విశాలాంధ్ర-అగళి :** స్థానిక పీఎం శ్రీ ఏపి మోడల్ స్కూల్ లో ఒకేషనల్ కోర్స్ బ్యూటీ అండ్ వెల్నెస్ ఇంటర్న్ షిప్ శిక్షణ పొందిన విద్యార్థులకు మంగళవారం ఎంఈఓ చంద్రశేఖర్ నాయుడు సర్టిఫికెట్ లను పంపిణీ చేసారు.10 రోజుల పాటు ఇంటర్న్ షిప్ పూర్తి చేసుకున్న 10 వ తరగతి విద్యార్థులకి 11,12 వ తరగతి చదువుతున్న విద్యార్థులకి ఎం ఇ ఓ చంద్ర శేఖర్ నాయుడు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం జాఫర్ చేతులు మీదుగా సర్టిఫికెట్ అందజేసారు.ఈ కార్యక్రమంలో ఎం ఇ ఓ 2చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు ఈ వోకేషనల్ కోర్సు వల్ల ఉపాధి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యూటీ అండ్ వెల్నెస్ ఒకేషనల్ ఉపాధ్యాయురాలు ఆర్.నాగరత్నమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యం

**విశాలాంధ్ర-ధర్మవరం:** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మతను వెలికి తీయడానికి చేసే ప్రయత్నమే యురేకా సైన్స్ ఎక్స్ పో అని గణేష్ మున్సిపల్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన యురేకా సైన్స్ ఎక్స్ పో విజేతల అభినందన సభ లో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన "ప్రయోగాల ఆన్లైన్ వీడియో కంటెస్ట్ యురేకా సైన్స్ ఎక్స్పో" లో మా పాఠశాలో విద్యార్థులు జిల్లా స్థాయిలో విజేతలు గా నిలవడం సంతోషంగా ఉందన్నారు . జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్సు సంబరాలతో పాటు సైన్స్ ప్రయోగాల వీడియో కాంటెస్ట్ యురేకా సైన్స్ ఎక్స్పో విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలను, దృక్పథాన్ని పెంచేందుకు ,శాస్త్రీయ పరిశోధనలకు నాంది పలికేందుకు దోహదపడుతుందన్నారు.ఈ సంధర్భంగా విజేతలు గా నిలిచిన డి.మేఘన, సి.తేజస్విని లను అభినందించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తున్నదనీ అన్నారు. జన విజ్ఞాన వేదిక శాస్త్రీయ, నైతిక విలువలతో కూడిన విద్య కోసం, ఆరోగ్యం కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం, స్వావలంబన కోసం కృషి చేస్తున్న సైన్స్ సంస్థ అని జెవివి అన్నారు . మానవాళి ఎదుర్కొనే అనేక సమస్యలకు పరిష్కారం చూపేది సైన్స్ మాత్రమేనన్నారు. నూతన విద్యావిధానం పేరుతో విద్యలో మూఢనమ్మకాలను చొప్పించే ప్రయత్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలన్నారు. దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందాలంటే పాఠశాలలు, కళాశా లల్లో అత్యాధునిక ప్రయోగశాలను అభివృద్ధి చేయాలన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న అధికారులు, పాలకులు సైన్స్ పేరుతో సుడో సైన్స్‌ను ప్రచారం చేస్తూ ప్రజల్ని అయోమయంలోకి, మూఢనమ్మకాల్లోకి నెట్టేస్తున్నారన్నారు. దీనిని గమనించి ప్రశ్నించాల్సిన అవసరం వుందన్నారు. కార్యక్రమంలో జేవీవీ పట్టణ ప్రధాన కార్యదర్శి వై.నరేంద్ర బాబు, ఏపిటీఫ్ నాయకులు రవీంద్రారెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు శేఖర్, గోపి,వెంకటరముడు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను బడిలో చేర్చాలి

**విశాలాంధ్ర-ఓడిసి రూరల్:** ప్రాథమిక పాఠశాలల పరిధిలో ఉన్న బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని కోరుతూ తంగేడు గుంట, బలిజపల్లి ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మంగళ వారం అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో వున్న సదుపాయాలు గురించి వివరించారు. తంగేడు కుంట ప్రాథమిక పాఠశాల మోడల్ ప్రైమరీ పాఠశాలలగా మార్పు చెందిందని ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని ప్రభుత్వా నియామకం చేపడుతున్న సందర్భంగా విద్యార్థులను చేర్చి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు.

## ఫౌండేషనల్ స్కూల్‌గా ఏర్పాటుకు వ్యతిరేకం

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** మండల కేంద్రంలో ఉన్న ఎంపిపి స్కూల్ను ఫౌండేషనల్ స్కూలుగా ఏర్పాటు చేయడం మేము వ్యతిరేకిస్తున్నామని స్థానిక విద్యార్థుల తల్లిదం డ్రులు అన్నారు. మంగవారం సింగల్ విండో మాజీ ఆధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, స్టోర్ డిలర్ సంఘం ఆధ్యక్షులు పయ్యావుల మోహన్ ఆద్వర్యంలో ఎం ఈఓలు వీరన్న, మల్లికార్జునలను విద్యార్థుల తల్లిదండ్రులు కలసి విన్నతి పత్రం అందించారు. ఎంపిపి స్కూల్ను ఫౌండేషనల్ ఏర్పాటు చేయడం వల్ల 1కిలో మీటర్ దూరంలో ఉన్న 3, 4, 5 తరగతులు విద్యార్థులకు ఇబ్బందులు పడుతారని అన్నారు. అ పాఠశాలకు వేళ్లాలంటే హైవే పై నడుచుకొంటు వేళ్లాలని అంతర్రాష్ట్ర రహదారి కావడమే కాకుండా వర్షం వస్తే మధ్యలో వంక వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలిపారు. బేసికెమేరీ స్కూల్‌గా పునర్వ్యవస్థీకరించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు, నిరసనలు ఉధృతం చేసా బిమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరక్టర్ నాగరాజు, ఎంఆర్సీ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబు హల్‌చల్

**విశాలాంధ్ర-గార్లదిన్నె:** మండల పరిధిలోని కల్లూరు గ్రామం ఎన్‌ఎచ్ 44 మీదుగా బీభత్సం సృష్టించాడు. కల్లూరు వైన్ షాప్ లో మద్యం విక్రయించి ఫుల్లుగా తాగి హైవే మీదుగా నడుచుకుంటా వచ్చిన అతడు ఎన్ హెచ్ 44 మీదుగా రానుపోను వాహనా లను ఆపుతూ హైవే మధ్యలో నిలబడి స్పీడ్‌గా వచ్చే వాహనాలను తిడుతూ పక్క నుండి వెళ్ళమని అల్లరి చేస్తుండగా స్థానికులు గమనించి అతని పక్కకు తీసుకురావడం జరిగింది. ఇలాంటి వారిని మరొకసారి హైవే మీదుగా రానివ్వకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను స్థానిక ప్రజలు కోరడమైనది.

## ఘనంగా వైసిపి రాష్ట్ర యువనేత ప్రణయ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర-ఉరవకొండ:** వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు వై.ప్రణయ్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి పార్టీ శ్రేణులు మంగళవారం ఉరవకొండ వైసీపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొని యువనేతకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రణయ్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎంపీపీ వెలుగొండ నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, మాజీ ఎంపీపీ ఏసి ఎర్రి స్వామి, వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర నాయకులు బసవరాజు, ఆ పార్టీ నాయకులు గోవిందు, ఎర్రి స్వామి రెడ్డి, ఓబన్న, సర్పంచ్ మల్లెల జగదీష్, వీరితో పాటు ఆ పార్టీ ఎంపీటీసీలు, సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎనిమిది మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

**విశాలాంధ్ర-తలుపుల:** పేకాట స్థావరాలపై దాడి చేసిన ఎస్ఐ నరసింహుడు సందర్భంగా మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, పేకాట ఆడుతున్నారని, రాబడిన సమాచారం మేరకు కుర్లి గ్రామ శివారులోని హంద్రీనీవా కాలువ సమీపంలో రైడ్ చేయగా పేకాట ఆడుతున్న 8 వ్యక్తులను పట్టుకొని వారిని అరెస్టు చేసి వారివద్ద ఉన్న 11,700/- రూపాయలను నగదును స్వాధీనం చేసుకొని వారిని పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ నరసింహుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మస్తాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 24న ఉచిత వడుగుల ఖత్న కార్యక్రమం

**విశాలాంధ్ర-తలుపుల:** స్థానిక పంచాయతీలో 24వ తేదీన జామియా మసీదు నందు ఉచిత వడుగుల ఖత్న కార్యక్రమం నిర్వహిస్తున్నామని 22వ తేదీ లోపు తమ పిల్లల పేర్లు నమోదు చేసుకోవాలని వడుగులు చేసిన అనంతరం పిల్లలకు ఉచితంగా ఒక కిట్టు పంపిణీ చేస్తామని నిర్వహులు జామియా మసీద్ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని గౌస్ మద్దీన్ ఫయాజ్ అహ్మద్ రఫీ నాయక్ కదిరి అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.